హుజురాబాద్ రాజకీయాల్లో
కేంద్ర బిందువుగా మారనున్న సబ్బని వెంకటేష్

- రాజకీయ ఆరెంగేట్రానికి రంగం సిద్ధం అంటున్న అతని అనుచరులు.
- ఇతర పార్టీలకు మద్దతా? లేక ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోనా?.
- నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారిన సబ్బని?.
- సబ్బని వెంకటేష్ తో ఇతర పార్టీల నాయకుల చర్చలు ఫలించేనా?

జమ్మికుంట, అక్టోబర్ 27(నినాదం న్యూస్)
హుజరాబాద్ నియోజకవర్గం లో ఇప్పుడు ఏ నోట విన్న సబ్బని వెంకటేష్ పేరే వినబడుతుంది సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ ఎంతోమంది పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతూ తన సేవా కార్యక్రమాలతో హుజూరాబాద్ నియోజకవర్గం లో తనదైన శైలిలో ఒక ముద్ర వేసుకున్న సాఫ్ట్వేర్ ఉద్యోగి సబ్బని వెంకటేష్. ఇప్పుడు హుజురాబాద్ నియోజకవర్గం లో సబ్బని వెంకటేష్ పేరు తెరమీదకి రావడంతో ఇతర రాజకీయ పార్టీల నాయకుల్లో కాస్త అలజడి మొదలైంది. వెంకటేష్ స్వగ్రామం హుజరాబాద్ మండలం సిరిసపల్లి గ్రామం పద్మశాలి కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యలు చదువుకుని సాఫ్ట్వేర్ కంపెనీలో పని చేస్తూ ఉన్న ఊరు పై మమకారంతో హిందూ సేవా కార్యక్రమాలు చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గం లోనే కాకుండా ఉత్తర తెలంగాణలోని దాదాపు ఐదు నియోజకవర్గాల్లో తన సేవా కార్యక్రమాలతో కేంద్ర బిందువుగా మారారు. కష్ట కాలంలో భారీ ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి సుమారు 500 ప్యాకెట్ల రక్తాన్ని దోనర్ల ద్వారా సేకరించి రక్త దాతగా నిలిచాడు. అంతేకాకుండా నిరుపేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం తోడ్పాటు అందిస్తూ వారిని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకునేలా తోడ్పాటు అందించారు. ఉన్నత స్థితికి చేరుకున్న ఎంతో మంది విద్యార్థులకు తన ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు సబ్బని వెంకటేష్ అని స్థానికులు కొనియాడుతున్నారు. ఇప్పటివరకు సామాజిక సేవలో ఉన్న వెంకటేష్ ఒక్కసారిగా తన ప్రస్థానాన్ని రాజకీయ రంగం వైపు మళ్లించడంతో నియోజకవర్గంలో అలజడి మొదలైంది. ఇప్పుడున్న పార్టీలలో చాలామందికి సభని వెంకటేష్ రాజకీయాల్లోకి వస్తున్నాడని తెలియగానే వారి వారి నాయకులను అతని వద్దకు పంపించి మద్దతు తెలిపాలని కోరినట్టు సమాచారం. కానీ ఇప్పటివరకు వెంకటేష్ ఎవరికి మద్దతు తెలపలేదు మద్దతు ఇస్తానని కూడా హామీ ఇవ్వనట్లు సమాచారం. అవసరమైతే హుజరాబాద్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్గా నిలబడి ద్వితీయ స్థానంలో నిలబడే సత్తా తనకు ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదిస్తే గెలుపు తనకేం కొత్త కాదని ఆయన అంటున్నట్లు తన మిత్రబృందం తెలుపుతున్నారు. సబ్బని వెంకటేష్ భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీకైనా మద్దతు తెలుపుతాడా లేక ఇండిపెండెంట్ గా బరిలో దిగుతాడా త్వరలోనే ఈ విషయంపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. సబ్బని వెంకటేష్ ఎవరికి మద్దతు తెలిపితే వారి గెలుపు నల్లేరు మీద నడికే అని జోరుగా చర్చ జరుగుతుంది. గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో పరోక్షంగా బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతు తెలిపి అతని గెలుపుకు తన వంతు పాత్ర పోషించినట్లు స్థానికంగా మాట్లాడు కుంటున్నారు. ఇలాంటి సామాజికవేత్త రాజకీయ రంగంలో అడుగుపెడితే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న వెంకటేశుకు మా మద్దతు ఉంటుందని నియోజక వర్గం లోని అతని ఆత్మీయులు అభిమానులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. సబ్బని వెంకటేష్ ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

IndoStar Home Finance Private Limited
Regd. Office: - Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093
CIN : U65990MH2016PTC271587 **Tel:** +91 22 45107701
Email: connect@indostarhfc.com; **Website:** www.indostarhfc.com

నోటీసు

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, మాస్టర్ డైరెక్షన్- నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ- హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వు బ్యాంక్) డైరెక్షన్స్, 2021 లోని పేరాగ్రాఫ్ 93 నిబంధనలను అనుసరించి, కంపెనీ యొక్క కార్యకలాపాలు సమీపంలోని **బ్రాంచ్ కార్యాలయం : ఇం.నెం.5-4-191/3, రాజశ్రీ కాంప్లెక్స్, ఓల్డ్ కలెక్టరేట్ రోడ్, ప్రకాశం బజార్, నల్గొండ, తెలంగాణ -508001** కు మార్చబడుతున్నందువలన **డోర్ నెం. 6-3-10/A, NC's సాయిప్లాజా, 2వ అంతస్తు, వి.టి. రోడ్, రామగిరి, నల్గొండ, తెలంగాణ- 508001** వద్ద గల కంపెనీ బ్రాంచ్ కార్యాలయము **26 జనవరి, 2024** నుండి వ్యాపార సమయములు ముగిసిన తరువాత మూసివేయబడును. ఒకవేళ ఏదైనా సహాయం అవసరమైనచో మీరు పైన తెలిపిన సమీపంలోని బ్రాంచ్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చును లేదా **connect@indostarhfc.com** ఇ-మెయిల్ పంపవచ్చును.
ఈ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (**www.indostarhfc.com**)లో కూడా పొందవచ్చును.

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
సం/- నిధి సదాని
తేది : 27.10.2023 కంపెనీ సెక్రెటరీ

కెసిఆర్ పాలనపై నమ్మకంతో
బిఆర్ఎస్ వైపు కుత్బుల్లాపూర్ యువత

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 27 (నినాదం న్యూస్):
ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వం, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో కుత్బుల్లాపూర్ లో గత తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే కేపీ వివేకానం ద్ తెలిపారు. సూరారం డివిజన్ నెహ్రూ నగర్ కు చెందిన వలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో నూతన పరిశ్రమలు, ఐటీ హబ్ ల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న, రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్న అది ఒక్క కేసీఆర్ కే సాధ్యం అని ప్రజలు విశ్వాసంతో స్కాములు చేసే కాంగ్రెస్ పార్టీ, మతతత్వ విద్వేష రాజకీయాలు చేసే బిజెపి పార్టీలకు నియోజకవర్గంలో చోటు లేదని ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు ముగ్గు చూపుతున్నారని ఎమ్మెల్యే వివరించారు.

మానకొండూర్ బిజెపి అభ్యర్థి
ఆరెపల్లి మోహన్‌కు బ్రహ్మరథం

శంకరపట్నం, అక్టోబర్ 27 (నినాదం న్యూస్):
భారతీయ జనతా పార్టీ శంకరపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ మానకొండూర్ బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఆరేపల్లి మోహన్ ప్రచార కార్యక్రమంలో మండలంలోని మక్త ముత్తారం కన్నాపూర్ ధర్మారం గడ్డపాక కాచాపూర్ గ్రామాలలో మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ అనేక గ్రామాలలో ప్రజలు భారతీయ జనతా పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు. స్థానిక శాసనసభ్యుడైన రసమయి బాలకిషన్ 10 సంవత్సరాలలో తన ఆస్తులను పెంచుకున్నాడు. మానకొండూరు నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఈ సందర్భంగా ఆరేపల్లి మోహన్ పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ వృత్తిరీత్యా డాక్టర్ ఈ యొక్క కరోనా సమయంలో మానకొండూరు నియోజకవర్గం లో ఏ ఒక్కరికైనా సేవ చేశాడా అని ప్రశ్నించారు. మానకొండూరు నియోజకవర్గం లో క్లినిక్ ఏర్పాటు చేసి క్యాంపులు ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఆరోగ్యం అందించాడని ఈ సందర్భంగా ప్రశ్నించాడు. 2009 సంవత్సరంలో బిఆర్పి అభ్యర్థిగా పోటీ చేసి 2014 వరకు పత్తా లేకుండా పోయిన కవ్వంపల్లి 2014లో తెలుగుదేశం తరఫున పోటీ చేసి ఓడిపోయిన తర్వాత కనీసం నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.నేను స్వయాన మానకొండూరు అసెంబ్లీకి చెందిన వాడను స్థానికున్ని సర్పంచుగా జెడ్పీటీసీ గా జిల్లా పరిషత్ చైర్మన్ గా ఒకసారి ఎమ్మెల్యేగా ప్రభుత్వ విపుగా నేను చేసిన పనులే తప్ప ఈ నియోజకవర్గంలో పది సంవత్సరాల నుండి అభివృద్ధి కుంటుపడిందని మోహన్ పేర్కొన్నాడు. టిఆర్ఎస్ హామీలైన రుణమాఫీ దళితులకు మూడెకరాల భూమి ఇంటికో ఉద్యోగం 57 సంవత్సరాలకే పెన్షన్ మరిచిపోయారని ప్రశ్నించాడు. 2018 ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులకు మోసం చేసిన ఈ బి ఆర్ ఎస్ కు ఓట్లు అడిగే అర్హత లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాలలో జరిగే మౌలిక సదుపాయాల కల్పన స్మశానవాటికలు రైతు వేదికలు హరితహారం ఉపాధి హామీ పథకం గ్రామపంచాయతీలకు ఇచ్చే నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో జరుగుచున్న అభివృద్ధి పనులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి ఏమి లేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. చల్లూరు నుండి కేశవపట్నం వరకు పనులు జరుగుతున్న డబుల్ రోడ్డుకు స్థానిక ఎంపీ బండి సంజయ్ కుమార్ గారు నిధులు కేటాయించారు. తప్ప అందులో రాష్ట్ర ప్రభుత్వానికి వాటా లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. కరీంనగర్ నుండి వరంగల్ వరకు జరిగే హైవే పనులు కూడా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని ఆరెపల్లి మోహన్ గారు పేర్కొన్నారు. ప్రజలంతా డబుల్ ఇంజన్ సర్కారును కోరుకుంటున్నారు. కనుక నవంబర్ 30న జరిగే పోలింగ్లో అధిక సంఖ్యలో పాల్గొని కమలం గుర్తుపై ఓటు వేసి ఆరేపల్లి మోహన్ గారిని గెలిపించాలని ఈ సందర్భంగా సూచించారు .కరోనా సమయంలో మోడీ గారు ఉచితంగా వ్యాక్సిన్ అందజేసి ఈ దేశాన్ని కరోనా బారి నుండి కాపాడాడని తెలియజేశారు .ప్రజలంతా రాష్ట్ర ప్రభుత్వం మోసాలను గ్రహించి కమలం పువ్వుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏనుగుల అనిల్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినుకొండ నాగేశ్వర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్, మండల ఉపాధ్యక్షులు కాంతల రాజిరెడ్డి, జానపట్ల రాజిరెడ్డి పెసరి వీరార్జున్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి సరేందర్ మండల శక్తి కేంద్రం ఇంచార్జీలు 6 గ్రామాల భూత అధ్యక్షులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

- యువత కాళ్లకు ముల్లు గుచ్చుకుంటే నా పళ్ళతో తీస్తా
- అన్న అంటే నేనున్నా అంటా యువతకు అండగా ఉంటా
- హుజురాబాద్ లో గులాబీ జెండా ఎగురవేస్తా..రూ1000 కోట్లతో అభివృద్ధి చేస్తా
- మూడోసారి కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయం
- యువత ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట అక్టోబర్ 27(నినాదం న్యూస్) :
యువత కాళ్లకు ముల్లు గుచ్చితే నా పళ్ళతో తీస్తానని బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కూతురు పాడి శ్రీనిక రెడ్డి మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన యువత ఆత్మీయ సమ్మేళనంలో విప్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఏ కష్టం వచ్చినా అన్న అంటే నేనున్నా అంటూ అనుక్షణం వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. 2 లక్షల 43 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిందని ఒక లక్ష 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశారని యువత ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఎవరు అవునన్నా కాదన్నా మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని మూడోసారి కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని అన్నారు. అందులో మొదట గెలిచే సీటు హుజురాబాద్ దే అని అన్ని సర్వేలు చెబుతున్నాయని హుజురాబాద్ లో బిఆర్ఎస్ కు ఎవరు ఊహించని మెజారిటీ వచ్చి తీరుతుందనీ హుజురాబాద్ లో గులాబీ జెండా ఎగురుతుందన్నారు. ప్రత్యర్థుల గుండల్లో రైళ్లు పరిగెత్తిస్తానని హుజురాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేసి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని రిటర్న్ గిఫ్ట్ గా రూ. 1000 కోట్ల నిధులు తెచ్చి హుజురాబాద్ నియోజకవర్గాన్ని మరో సిద్దిపేట, సిరిసిల్ల కరీంనగర్ లా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. జమ్మికుంటను టూరిజం స్పాట్ గా నాయిని చెరువును చేస్తానని ఔటర్ రింగ్ రోడ్డును నిర్మిస్తానని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మిస్తానని స్పోర్ట్స్ స్టేడియం కట్టిస్తానని వావిలాల చల్లూరు ఉప్పల్ శనిగరం గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేస్తానని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాల నుండి రూ 37 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రైతులు బాగుండాలని 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటు రైతు బంధు అందజేస్తున్నారని అన్నారు. రాష్ట్రం రాకముందు రూ 200 ఉన్న ఆసరా పెన్షన్ రూ 2000 చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాల దిమ్మ దిగిపోయిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు రూ 3000 ఇవ్వడం జరుగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా వంటి అనేక పథకాలు అమలుచేసి అందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దశలవారీగా రైతుబంధును రూ 16,000, గ్యాస్ సిలిండర్ రూ 400కే, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ15 లక్షల వరకు ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు. కెసిఆర్ బీమా పేరుతో మరో కొత్త పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ధీమా అనే పథకానికి రూపకల్పన చేసి రూ 5 లక్షల సహాయం అందించనున్నట్లు తెలిపారు. మాట ఇస్తే మడమ తప్పని చెప్పిందే చేస్తానని చేసిందే చెప్తానని అన్నారు.గత ఎమ్మెల్యేకు 20 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఎన్నికల్లో అభివృద్ధి చేసే బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి నేను మీ కళ్ళ ముందు ఎదిగిన బిడ్డను ఈ బిడ్డను మీరే కాపాడాలని మీ కుటుంబ సభ్యుడిగా భావించి మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

ప్రతి కార్యకర్త కథానాయకుడు కావాలి...
మాజీ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి.
గ్రామాలలో పట్టణాలలో ఉండే ప్రతి కార్యకర్త కథానాయకుడు కావాలని మాజీ మంత్రి ఇనీగాల పెద్దిరెడ్డి యువతకు పిలుపునిచ్చారు. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన యువత ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏమీ ఉండదని ఆయన అన్నారు. హుజురాబాద్ హుస్నాబాద్ నియోజకవర్గాల గెలుపు బాధ్యత సీఎం కేసీఆర్ నా పూజ స్థందాలపై పెట్టారని రెండు నియోజకవర్గాల అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాపై ఉందన్నారు. నేను విద్యార్థిగా ఉన్న సమయంలో 1969 లో తెలంగాణ ఉద్యమ సమయంలో తెలవని వారిని విద్యార్థులు యువత గెలిపించాలని తెలిపారు. హుజురాబాద్ ప్రజలు చాలా చైతన్యం కలిగిన వారిని నేను ఎవరో తెలియని సమయంలో ఎన్టీఆర్ ముఖం చూసి రెండు సార్లు నన్ను హుజురాబాద్ ప్రజలు గెలిపించాలని వారి రుణం కొంత మేరకు తీర్చుకున్నానని ఇంకా తీసుకోవాల్సి ఉందని తెలిపారు. నేను ఈ రెండు నియోజకవర్గాల్లో తిరుగుతుంటే ఎన్నికల సమావేశాల లాగా లేవని విజయోత్సవ సభలు లాగా ఉన్నాయని అన్నారు. గ్రామ గ్రామాన ప్రజలు టిఆర్ఎస్ పార్టీకే ఓట్లు వేస్తామని ఏకతీయుల తీర్మానాలు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు మంచి చేస్తే ప్రేమిస్తారని చెడు చేస్తే పాతాళంలోకి తొక్కేస్తారని తెలిపారు. గెలుపు తథ్యమని మెజారిటీ కోసం కృషి చేయాలని కేటీఆర్ కన్నా ఎక్కువ మెజార్టీ తీసుకురావాలని కార్యకర్తలను కోరారు. హుజరాబాద్ ప్రాంత అనువైన ప్రాంతమని హుజురాబాద్ జిల్లా ఆవశ్యకతను కెసిఆర్ కి వివరించానని తెలిపారు. తప్పు చేస్తే నష్టపోతామని తప్పు చేయవద్దని అధికారం లేని పార్టీకి ఓటు వేస్తే నష్టపోయేది మనమే అని ఆయన తెలిపారు. పేదవాడి కష్టం విలువ తెలిసిన నాయకుడు కావాలని మన టీమ్ లో ఉండి ఓడిపోవాలనీ అనుకునేవాడు దుర్మార్గుడని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అని అందులో కౌశిక్ రెడ్డి ఉంటాడని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనీగాల పెద్దిరెడ్డి మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీ రామ్ శ్యామ్ బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్ మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాజీ మార్కెట్ చైర్మన్ పొల్సాని సత్యనారాయణ రావు జమ్మికుంట పిఎసిఎస్ అధ్యక్షుడు పొనగంటి సంపత్ ధర్మారం సింగిల్ విండో అధ్యక్షుడు కే శ్రీకాంత్ రెడ్డి బిఆర్ఎస్ తిరుపతి రెడ్డి సాధారణ రెడ్డి సంజీవరెడ్డి యూత్ నాయకులు జువ్వాజి కుమారస్వామి అనురాగ్, మున్సిపల్ కౌన్సిలర్లు యూత్ నాయకులు పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు విద్యార్థి నాయకులు యూత్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమర పోలీసుల త్యాగాలు మరువలేనివి

- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్
- రక్తదాన శిబిరం విజయవంతం

జగిత్యాల, అక్టోబర్ 27 (నినాదం న్యూస్):
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో ఫ్లాగ్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక విరూపాక్షి ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ హాజరై పోలీస్ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విధి నిర్వహణలో ప్రాణార్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడుతూ సంఘవిద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమరులైన పోలీసు వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసే విధంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డిఎస్పీ లు, సీఐ లు ,ఎస్ఐలు , సిబ్బంది వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు రక్తదానం చేసే విధంగా అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు. జగిత్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తో పాటుగా కరీంనగర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది, స్థానిక బ్లడ్ బ్యాంక్ వైద్యులు, సిబ్బంది సహకారం పట్ల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు, ఎంతోమంది వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరం వారికి సహాయం కోసం అమరవిరుల స్మరకర్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 300 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, బి ఎస్ పి సిబ్బంది, జిల్లాలోని యువకులు, పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న 60 సంవత్సరాల ఏ ఎస్ ఐ చంద్రశేఖర్ రక్తదానం చేసినందుకు మరి అదే విధంగా ఎక్కువసార్లు రక్తదానం చేసిన యువకులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ లు ప్రభాకర రావు, భీం రావ్, డిఎస్పీలు రవీంద్ర కుమార్, వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు నటేశ్,కోటేశ్వర్ ,రమణమూర్తి , ఆరిఫ్ అలీ ఖాన్ , ఆర్.ఐ లు వేణు ,రామకృష్ణ ,జనిమియా మరియు ఎస్.ఐ లు, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ , పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం

- మా మద్దతు ఎమ్మెల్యే జిఎంఆర్ కే
- పద్మశాలీల ఏకగ్రీవ తీర్మానం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు అక్టోబర్ 27 (నినాదం న్యూస్):
పటాన్చెరు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్తూ,అన్ని వర్గాల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ అభ్యర్థి,ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ పటాన్చెరు నియోజకవర్గ పద్మశాలి సంఘం ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు.శుక్రవారం పటాన్చెరులో ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు.అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి తమ నిర్ణయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. 60 ఏళ్లలో సాధించని ప్రగతిని దశాబ్ది కాలంలో చేసి చూపించిన సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మరింత ముందుకు కొనసాగించాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఘన విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన పద్మశాలీలకు స్వరాష్ట్రం సిద్ధించాక వారి జీవితాల్లో నవశకాన్ని ప్రారంభించిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు.గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు నేత కార్మికులను ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు.వారికి తగిన నిధులు కేటాయించకుండా, రాయితీలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారన్నారు.పరిశ్రమలను మూసివేస్తూ,సంఘాల నుంచి ఖరీదులు చేయకుండా కార్మికులను రోడ్డుపాలు చేశారని విమర్శించారు.కానీ, బీఆర్ఎస్ సర్కారు నేతృత్వంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పద్మశాలీలకు సముచితస్థానం కల్పిస్తూ.. వారిని అన్ని రంగాల్లో ముందంజలో నిలుపు